సీఎం సహాయ నిధి నుంచి రూ. 5.50వేలు బాధితునికి అందజేత

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ఇటీవల భవన ప్రమాధంలో తీవ్రంగా గాయపడిన మండలం ఊడికలపాడు గ్రామానికి చెందిన నేతింటి సూర్యనారాయణకు వైద్య ఖర్చులు నిమిత్తం బుధవారం సీఎం సహాయనిధి నుంచి రూ. 5,50,000లు చెక్కును ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జీ దువ్వాడ శ్రీనివాస్ తన సోదరుడు వైఎస్సార్‌సీపీ నాయకుడు నేతింటి అప్పలస్వామికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అద్యక్షుడు బాదాన మురళి, మండల పరిషత్ ఉపాధ్యాక్షుడు దుక్క రోజా రామక్రిష్ణ, బోయిన నాగేశ్వరరావు, సర్పంచ్ కాళ్ళ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటి కేసులో వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం దంత గ్రామంలో గల నెల 28వ తేదీన జరిగిన ఘర్షణలో బొమ్మాళి శివ ఇచ్చిన పిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన సూరపు గోవిందరావును బుదవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్టు స్థానిక ఎస్ఐ ఎస్.కె. మహ్మద్ అలీ తెలిపారు. పోలీసుల తెలిపిన వివరాలు ప్రకారం గత నెల 28వ తేదీన గ్రామంలో బొమ్మాళి శివను కులం పేరుతో దూషించి దాడికి పాల్పడ్డాడని దీనిపై బొమ్మాళి శివ ఇచ్చిన పిర్యాదు మేరకు కాశీబుగ్గ డీఎస్పీ శివరామిరెడ్డి, టెక్కలి సిఐ సూర్య చంద్రమౌళిలతో దర్యాప్తు నిర్వహించి, నిందుతుడు సూరాపు గోవిందరావును అరెస్టుచేసి రిమాండ్‌కు పంపినట్లు ఆయన తెలిపారు.

ఆదిత్యుని దర్శించుకున్న దేవాదాయ విజయవాడ కమిషనర్

విశాలాంధ్ర-అరసవల్లి : ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని బుధవారం ఉదయం దేవాదయ ధర్మదాయ శాఖ ప్రధాన కార్యాలయం విజయవాడ డిప్యూటీ కమిషనర్ రత్నరాజు దేవాలయంనకు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి శ్రీ స్వామి వారి జ్ఞాపికను ఆలయ ఇంచార్జ్ సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ బి ఎస్ చక్రవర్తి, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీతంరాజును గెలిపించాలి

పలాస మున్సిపల్ చైర్మన్ గిరిబాబు



విశాలాంధ్ర-కాశీబుగ్గ : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి బలపర్చిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకరరావును ఉత్తరాంధ్ర పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. బుధవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో 30, 11 వార్డుల్లో ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గిరిబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి సీతంరాజు సుధాకరరావును ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ సతీష్, పలాస మున్సిపల్ వైస్ చైర్మన్ బొర బుజ్జి, మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, గోపి, బడగల బల్లయ్య, బల్ల శ్రీనివాసరావు, పోతనవల్లి హరి, బెల్లాల శ్రీనివాసరావు, దుర్గాశంకర్ పండా, పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మరువాడ పంచాయతీ చిన మరువాడ గ్రామానికి చెందిన, చొక్కర దమయంతి మృతి చెందడంతో, మృతిని తల్లి నీలమ్మకు తక్షణ ఆర్థిక సహాయం 10 వేల రూపాయలు వైఎస్సార్ భీమా మరువాడ పంచాయతీ వైకాపా పార్టీ ఇంచార్జ్ గంట ఈశ్వరరావు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్‌లు లక్ష్మీ, సంతోష్, రాము, వెల్ఫేర్ అసిస్టెంట్ మధు కుటుంబ సభ్యులు కృష్ణారావు, రామారావు ఉన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి : తహశీల్దార్

విశాలాంధ్ర-పలాస: రాబోయే శాసనమండలి ఎన్నికలకు సంబంధించి పలాసలో గల పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తిచేశామని పలాస తహశీల్దార్ మధుసూధనరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ సోమవారం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఎన్నికల కమిషనల్ సూచించిన ఏదైనా ఓటరు గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకువెళ్లాలని, పోలింగ్ బూతుల్లో ఇచ్చిన పెన్‌ను మాత్రమే వాడాలని అన్నారు. బ్యాలెట్ పేపరుపై గుర్తులు ఉండవని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు మాత్రమే ఉంటాయని తెలిపారు. ఓటరు తాను వేయదలుచుకున్న ఓటును అభ్యర్థి పేరు ఎదురుగా ఉన్న గడిలో నెంబరు 1గా వేయాలని, హిందు అరబిక్ సంఖ్యలు మాత్రమే వాడాలని సూచించారు. తెలుగు అంకెలు, రోమన్ అంకెలు వాడినా, అక్షరాల్లో ఓటు రాసినా ఆ ఓటు చెల్లదని తెలిపారు. అలాగే ఓటుపై సంతకాలు చేయడం, నిరసన తెలియజేయడం వంటివి చేసినా కూడా ఆ ఓటు చెల్లదని స్పష్టం చేశారు. అభ్యర్థి పేరు ఎదురుగా రైట్, రాంగ్ గుర్తులు పెట్టకూడదని, ఒకటి అంటూ తప్పనిసరిగా వేయాలని, తరువాత వేయకపోయినా పర్వాలేదని అన్నారు. 1 వేయకుండా 2, 3 అంటూ రాస్తే ఆ ఓటు చెల్లదని, రెండు పేర్లుకు మధ్యలో సంఖ్య 1 వేసినా ఆ ఓటు చెల్లదని అన్నారు. ఒకే అంకె ఇద్దరికి ఓటు వేసినా, బ్యాలెట్ పేపరులో ఏ ఒక్కరికి సంఖ్య గుర్తించకపోయినా ఆ ఓటు చెల్లదని స్పష్టం చేశారు.

వైసీపీ తీర్థం పుచ్చుకున్న గోపాలపురం 'టిడిపి' నాయకులు

విశాలాంధ్ర-సారవకోట/నరసన్నపేట : నియోజకవర్గంలోని సారవకోట మండలం గోపాలపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, పిల్ల గోపాల్‌దొర తన అనుచరులతో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం పోలాకి జెడ్పీటిసి, యువజన నాయకులు, డా.ధర్మాన కృష్ణచైతన్య సమక్షంలో గోపాల్‌దొర వైసిపిలోకి చేరగానే, డా.చైతన్య టిడిపి నాయకులకు వైసిపి కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గోపాల్‌దొర మాట్లాడుతూ ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా పలు సంక్షేమ పథకాలను అందచేస్తున్నారని, గతంలో ఏ ప్రభుత్వం అందించలేని పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ పంపిణీ చేయటాన్ని ఆకర్షితుడునై వైసిపి పార్టీలోకి చేరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో మీదే కీలకపాత్ర : ఎమ్మెల్సీ దువ్వాడ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రానున్న ఎన్నికల్లో గృహసారధులదే కీలకపాత్ర అని ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. ఆయన బుధవారం మండ లంలోగల యలమంచిలి సచివాలయం పరిధిలో గల పరిధిలోగల సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు గృహసారదులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వాలంటీర్లుకు ఎన్నికల సంఘం అడ్డుపడితే వారి స్థానంలో గృహసారధులు ఆలోటును భర్తీచేసి పార్టీ విజయానికి కృషిచేయాలన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో అమలైన సంక్షేమానికి ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమానికి వ్యత్యాసాన్ని వివరించాలన్నారు. రానున్న ఎన్నికల్లో గృహసారధులదే కీలక భూమిక ఉండనుందన్నారు. రానున్న 18వ తేదీ నుంచి జరగనున్న ఇంటింటికి గృహసారథులు కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. గృహసారథులు వారికి కేటాయించిన కుటుంబాలకు సంబం ధించి పూర్తి సమాచారంతో పాటు అ కుటుంబాలకు దగ్గరగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ వారికి దగ్గరవ్వాలన్నారు. అలాగే గ్రామంలో పర్యటించి వృద్దులతో, యువతతో జగన్‌మోహన్‌రెడ్డి పారిపాలన గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అద్యక్షుడు బాడాన మురళి, సచివాలయ కన్వీనర్ల ఇన్‌చార్జీ గద్దవలస నాగభూషణరావు, మండల పరిషత్ ఉపాద్యక్షుడు దుక్కరోజారామక్రిష్ణ, మండల పార్టీ అద్యక్షుడు నూక సత్యరాజు, మండల విప్ బొడ్డు అప్పన్న, స్థానిక సర్పంచ్ కవిటి రామరాజు అమ్ములమ్మ, ఎంపీటీసీ హనుమంతు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఒంటరి మహిళకు నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని కుసుంపురం గ్రామానికి చెందిన జేమా దొళాయి అనే ఒంటరి మహిళకు స్థానిక మాతృమూర్తి యువజన సంఘం నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అన్నపూర్ణ అమృతహస్తం పేరిట అందజేసి తన ఉదారత చాటుకుంది. ఈ మేరకు జేమాదొళాయి దీర్ఘకాలంగా అనారొగ్యంతో బాధపడుతుంది. దినసరి కూలీ,ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంది ఒంటరి మహిళ అనే విషయాన్ని తెలుసుకున్న మాతృమూర్తి యువజన సంఘ సభ్యులు జేమా దొళాయి ఇంటి వద్దకు వెళ్లి నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులు (బియ్యం,కందిపప్పు, నూనె, పంచదార, బంగాళ దంపలు, ఉల్లి, బెల్లము, పసుపు పొడి, గోధుమపిండి మొదలైన వస్తువులు)అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు చలపతి, సురేష్,భాష, కవిస్వరరావు, రమేశ్, నాగేష్, పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : ఎచ్చెర్లలోని అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసిన అనంతరం మహిళా విభాగం నేతలను సత్కరించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు వీడియో రూపంలో సందేశాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బెందు మల్లేశ్వరరావు వావిలివల్లి రామకృష్ణ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బోర శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి ముప్పిడి సుజాత, విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గం ఉపాధ్యక్షురాలు బల్లాడ అరుణ, పార్లమెంటరీ మహిళా విభాగం అధికార ప్రతినిధి గంటా సంధ్య గజపతి తదితరులు పాల్గొన్నారు.

అబ్జర్వర్ డైరీలోని నిబంధనలు పాటించాలి

- పోలింగ్‌కి గంట ముందుగా కేంద్రానికి చేరుకోవాలి - ఎన్నికల పరిశీలకులు జె.శ్యామలరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం : స్థానిక సంస్థలు ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ నిబంధనలు సక్రమంగా అమలు జరిగేలా చూడాలని ఎన్నికల పరిశీలకులు జె.శ్యామలరావు తెలిపారు. బుధవారం వారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మైక్రో అబ్జర్వర్ శిక్షణా తరగతులకు ఎన్నికల పరిశీలకులు జె. శ్యామలరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్ ఎన్నికల ప్రక్రియ సక్రమంగా జరిగేలా పరిశీలించాలన్నారు. పోలింగ్ కి గంట ముందుగా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. మహిళలు, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటుచేయాలన్నారు. మంచినీరు తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటును పరిశీలించాలన్నారు. రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్లు, ఇతర సిబ్బంది హాజరు పరిశీలించాలన్నారు. అబ్జర్వర్ డైరీలోని నిబంధనలు పాటించాలని, చెక్ లిస్ట్ ప్రకారం సరిచూసుకోవాలని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ మాట్లాడుతూ శాసన మండలి ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు మైక్రో అబ్జర్వర్లు కీలకంగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ప్రిసైడింగ్ అధికారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. మార్చి 12 తేదీన ఎన్నికలకు సంబంధించి సామాగ్రిని పంపిణీ చేయడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్‌కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎన్నికలకు వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మార్చి 13 తేదీ పోలింగ్‌కు ముందు పారదర్శకతకు ఖాళీ బ్యాలెట్ బాక్స్ ను ఏజెంట్ సమక్షంలో చూపించి పోలింగ్ ప్రారంభించాలని అన్నారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు గుర్తింపు కార్డు తప్పనిసరి అని స్పష్టం చేశారు. అనంతరం ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు పగడ్బందిగా నిర్వహించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరీ, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

శ్రీముఖలింగేశ్వరుని డోలోత్సవం

విశాలాంధ్ర-జలుమూరు : శ్రీముఖలింగేశ్వరుని చక్రతీర్థ స్నానం శ్రీకూర్మనాథస్వామి డోలోత్సవం సందర్భంగా బుధవారం శ్రీముఖలింగేశ్వర స్వామికి వంశధార నదిలో పాలు పంచామృతాలు, వేదమంత్రాలతో పూజలు చేసి చక్రతీర్థ స్నానాలను నిర్వహించారు. ఆలయంలో పూజలు చేసిన అనంతరం పార్వతీ పరమేశ్వరుని పల్లకిలో ఆశీనులు చేసి గ్రామోత్సవం నిర్వహించారు. అర్చకుల సమన్వయకర్త శేషాద్రి వేంకటాచలం, వంచాది ప్రభాకరరావు, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : మచిలీపట్నం వేదికగా మార్చి 14న జరగబోయే జనసేన 10వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఆమదాలవలస నియోజకవర్గ నాయకులు పైడి మురళి మోహన్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పై జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు రాజకీయం చేస్తున్నారని, దాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, రానున్న రోజుల్లో జనసేన పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఓర్పుకు... ఓదార్పుకు ప్రతీక మహిళ

వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట : సృష్టిలో ఓదార్పుకు.. ఓదార్పుకు ప్రతీక మహిళని వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక వైసిపి కార్యాలయంలో మహిళా దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళలు పాలతో అభిషేకం చేశారు. అనంతరం కృష్ణదాస్ మాట్లాడుతూ మానవత్వానికి విలువనిచ్చి, పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ఆరితేరిన మహిళలు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో వెలమ, శ్రీశైన, పొందరి కార్పొరేషన్ చైర్మన్లు, పంగ కృష్ణవేణి, చీపురు రాణి, రాజాపు హైమావతి, సుడా చైర్మన్, కోరాడ ఆశాలత, నరసన్నపేట జెడ్పీటిసి, చింతు అన్నపూర్ణ, పోలాకి ఎంపిపి, ముద్దాడ దమయంతి, వియన్‌పురం సర్పంచ్, పుట్టా ఆదిలక్ష్మీ, శ్రీముఖలింగం దేవస్థానం డైరక్టర్, సవర శైలజ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం నౌపడ పోలీస్ స్టేషన్ పరిధిలో గల హనుమంతునాయుడుపేట రహదారిలో ద్విచక్ర వాహనం ద్విచక్ర వాహనం ప్రమాదంలో నౌపడ గ్రామానికి చెందిన యువకుడు బొంగు రాజారెడ్డి 40 బుధవారం మృతి చెందారు. నౌపడ నుంచి కోటపాడు తన అత్తవారింటికి వెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగిందని నౌపడ ఎస్ ఐ లావణ్య తెలిపారు. మృతుని కి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలను సేకరించి మృతదేహాన్ని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం టెక్కలి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

ఉత్సాహంగా హోలీ

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : బుధవారం పట్టణంలో చిన్నారుల నుంచి పెద్ద వారి వరకూ ఒకరికి ఒకరు రంగులు పూసుకుని స్నేహభావాన్ని వ్యక్తం చేస్తూ హోలీని వేడుకగా జరుపుకున్నారు. సురంగిరాజా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎలియన్స్ క్లబ్ ప్రతినిధులు హోలీ సంబరాల్లో మునిగి తేలారు. మున్సిపల్ ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మితో సహా పలువురు ప్రజా ప్రతినిధులు ఆయా ప్రాంత ప్రజలు స్నేహితులు సన్నిహితులతో రంగుల పండుగ ఆనందాలు పంచుకున్నారు. మహిళలకు హోలీతో పాటు ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

కవిటిలో : మండలంలో హెూలీ పండగ

వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే వివిధ గ్రామలలో చిన్నా పెద్ద భేదం లేకుండా చిన్నారులు, పెద్దలు, మహిళలు, యువతీ యువకులు రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుని హెూలీ పండుగ జరుపుకున్నారు. చిన్నారులు ఉదయం నుండే చిన్న చిన్న కర్రలతో జాజిరి పాటలు పాడుతూ జాజిరి ఆట ఆడారు. గ్రామాలు,రోడ్లు రంగులమయం అయ్యాయి. ఒకరికి ఒకరు రంగులు చల్లి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఆర్‌అండ్‌బి అధికారులారా స్పందించేదెప్పుడు?

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : మండలానికి ఆర్ అండ్ బి అధికారులు సిరికన్ను వేస్తున్నారా..! పర్యవేక్షణ లోపం మాత్రమేనా. సమాధానం దొరికేదేలా...? మండలంలోని నందికొండ జంక్షన్ నుండి ఎల్ ఎన్ పేట మండలంలోని బొర్రంపేట వరకు రిపేర్ వర్క్స్ మరియు జంక్షన్లో ఆమదాలవలస రోడ్డుకు చెరువు గట్టు మెట్లు వరకు సిమెంట్ రోడ్డుకు ప్రభుత్వం నుండి రూ.25 లక్షలు గ్రాంట్ వచ్చినట్లు అధికారులే తెలియచేశారు. అయితే పనుల నాణ్యతలో ఎటువంటి శ్రద్ధ వహించకపోవటం బాధాకరం. రోడ్డు నిర్మాణానికి సిమెంట్ శాతం తగ్గించినట్లే, రోడ్లకు ఇరువైపులా మట్టి వేయటంలోనూ నాణ్యత లేదు. స్థానికులు సమాచారం ప్రకారం కింద గడ్డి వేసి దానిపైన మట్టివేస్తునట్లు తెలిపారు. స్థానికులు అడిగితె అధికారులతో మాట్లాడుకోమని కాంట్రాక్టర్ పర్యవేక్షుకుడు తెలిపినట్లు స్థానికులు తెలియచేసారు. అయితే రోడ్డు కు ఇరువైపులా ఎర్ర కంకర వెయ్యకుండా మట్టి వెయ్యటం, ఎత్తుగా కనిపించటానికి క్రింద గడ్డివేయటం చిత్రమే అంటున్నారు స్థానికులు. ఇంతక మునుపు కూడా పత్రికల ద్వారా అధికారులకు తెలియ చేసిన అధికారులలో స్పందన లేదని, ఇలా అయితే ఏడాదికే ఇబ్బందులు ఎదుర్కోవలిసి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. దీనికి అధికారులే సమాధానం చెప్పాలి.

బారువలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాలు

విశాలాంధ్ర-సోంపేట : అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎమ్మెల్సీ ఎన్నికలను సోంపేట మండలంలో ఆ పార్టీ నేతలు ప్రచారాలు వేర్వేరుగా సాగిస్తున్నారు. మండలంలో బుధవారం ప్రచారాలు పరిశీలిస్తే వైకాపా ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిరియా సాయిరాజ్, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు కలిసి సోంపేటలో ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నేతలతో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం నిర్వహించగా జెడ్పీటిసి తడక యశోద, ఆమె భర్త, పలాసపురం సర్పంచ్ తడక జోగారావుతో కలిసి బారువ మేజర్ పంచాయతీలో ఓటర్లను కలిసి కరపత్రాలు పంచి ప్రచారం చేపట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అందిస్తున్న ఉత్తమ పాలనకు ఎమ్మెల్సీ ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని పేర్కొన్నారు. అటు పట్టభద్రులు ఎమ్మెల్సీ స్థానాన్ని, ఇటు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాన్ని మంచి మెజార్టీతో గెలిచేందుకు కృషి చేయాలని కోరారు.

ఘనంగా ముగిసిన చక్రధరస్వామి డోలోత్సవాలు

- కమనీయం స్వామివారి కామదహనం... - స్వామివారిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామంలో శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామివారి డోలోత్స వాలు ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువ జామున స్వామివారికి ప్రత్యేక రథంపై దేవుని మాన్యము ప్రాంతానికి తీసుకు వెళ్లి అర్చకులు సత్యం స్వామి, రాజుస్వామి, రాజేష్ స్వాముల ఆధ్వర్యంలో కన్నుల పండువగా కామదహన కార్యక్రమం చేపట్టారు. అనంతరం దేవుని మండపం వద్ద డోలారోహణం, వసంతోత్సవం, కార్యక్రమం చేపట్టారు. అలాగే స్వామివారి తిరువీధుల కార్యక్రమం అనంతరం చక్రస్నానంతో స్వామివారి డోలోత్సవంలు ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముందుగా శుక్రవారం రాత్రి చుట్టుప్రక్కల గ్రామాలతోపాటు జిల్లా కేంద్రం నుండి ఒరిస్సా నుండి కూడా అధికసంఖ్యలో భక్తులు స్వామివారికి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామం జనసంద్రంగా మారింది. భక్తులకు ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై రాము, పోలీస్ సిబ్బంది పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వేల సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ప్రభుత్వానికి అండగా నిలవండి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : రాష్ట్రంలో తమ పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టబోయే కార్యక్రమాలతో పాటు మానిఫేస్టోలో పేర్కొనని పథకాలను కూడా ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వై.సి.పి నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపధ్యంలో వై.సి.పి అభ్యర్థి అభ్యర్థి సీతంరాజు సుధాకర్ తరపున ప్రచారంలో భాగంగా వై.ఎస్.ఆర్ మున్సిపల్ కళ్యాణ మండపంలో పట్టణంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల అధ్యాపకులను సమావేశపర్చి వారి ఓట్లను అభ్యర్థించారు. ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్న ప్రభుత్వం, ముఖ్యమంత్రిపై లేనిపోని ఆరోపణలతో ప్రతిపక్ష తెలుగుదేశం సహా ఇతర పార్టీలు బురదజల్లి ప్రజలను మభ్యపెడుతున్నాయని, ఇటువంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయులు ప్రభుత్వానికి అండగా నిలవాలని సాయిరాజ్ కోరారు. వై.సి.పి జిల్లా ప్రచార విభాగం కన్వీనర్ తాడి ఆదిరెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్త సాలిన డిల్లిలతో కలిసి నిర్వహించిన సమావేశంలో రెడ్డిక కార్పొరేషన్, సీడ్ ఏపి ఛైర్మన్లు దుక్క లోకేశ్వర రావు, సాడి శ్యామ్‌ప్రసాద్, సోంపేట ఎమ్పీపి డాక్టర్ ఎన్.దాసు, వి.ఆర్.ఓ ఉప్పాడ రాజు, కారంగి మోహనరావు, దక్కత నూకయ్య, పిట్ట మామయ్య, ఆశి పురుషోత్తం, రాంపత్ని చిట్టిబాబు, చాట్ల తులసీదాసు తదితరులు పాల్గొన్నారు.

సీతంరాజు సుధాకర్‌ను గెలిపించండి

విశాలాంధ్ర-కొత్తూరు : పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైస్సార్ సిపి బలపర చిన సితంరాజు సుధాకర్‌ను గెలిపించాలని కోరుతూ కొత్తూరు వైసీపీ నాయుకులు గురువారం మండలంలోని వంశధార నిర్వాసితుల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. వైసీపీ జిల్లా కార్యదర్శి బర్రి శ్రీనివాసరావు, ఆ పార్టీ నాయుకులు మొజ్జదా చక్రపాణిల ఆధ్వర్యంలో మెట్టూరు బిట్1, మెట్టూరు బీట్2, కృష్ణాపురం, ఎన్ని రామన్నపేట తదితర గ్రామాల్లో వైసీపీ నాయుకులు పట్టబద్రులైన ఓటర్లను కలసి మొదటి ప్రాధాన్యత ఓటును వైసీపీ బలపరిచిన సితంరాజు సుధాకర్‌కు వేసి అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బేలెట్ నమూనా పత్రాలను ఓటర్లకు అందజేశారు.

కోటబొమ్మాళి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటుని వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోటబొమ్మాళి మేజరు పంచాయతీ సర్పంచ్ కాళ్ళ సంజీవరావు కోరారు. ఆయన బుధవారం మండలం కోటబొమ్మాళి, మంచాలపేట, బంజీరుపేట, ప్రకాష్‌నగర్ కాలనీ, విద్యుత్ నగర్ గ్రామాల్లో పట్టభద్రులను కలిసి తమ ఓటును వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. సీతంరాజు సుధాకర్ గెలిపించి జగన్నాను కానుకగా ఇద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సీతంరాజు సుధాకర్, నర్తు రామారావులను గెలిపించండి



సంతబొమ్మాళిలో : ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థులు సీతంరాజు సుధాకర్, నర్తు రామారావులను గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్లను వైకాపా నాయకులు కోరారు. బుధవారం మేఘవరం, మరువాడ, లక్కీవలస తదితర గ్రామాల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లను వారి కుటుంబ సభ్యులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటుగా పైఇద్దరి అభ్యర్థులు గుర్తులపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జడ్పిటిసి పాల వసంత రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు కెళ్ళి జగన్నాయకులు (గోవిందరావు) కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నక్క చింతామణి భీమారావు, మేఘవరం, లక్కీవలస ఎంపిటిసిలు సూరాడ రాజారావు, చింతల రాజులు, మేఘవరం లింగుడు, మూలపేట లక్కివలస సర్పంచులు పరపటి సునీత శ్రీనివాసరెడ్డి, తై. నారాయణరావు, జీరు బాబురావు, శ్రీరంగం వీరాస్వామి గెద్దలపాడు విద్యాకమిటీ చైర్మన్ మంకు గారయ్య, వైకాపా నాయకులు, పాలతగాం సర్పంచ్ ప్రతినిది, నక్కిట్ల నరేష్, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సచివాలయాల సిబ్బంది ఉన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యంగా సీఎం జగన్ పాలన : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర-పాతపట్నం : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాతపట్టణంలోని తన క్యాంపు కార్యాలయానికి సమీపాన ఉపాధి హామీ పనులు చేసుకుంటున్న మహిళల ఆహ్వానమేరకు వారి దగ్గరకు వెళ్లి వారితో కలిసి కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకను, హెూలీ సంబరాన్ని ఎమ్మెల్యే రెడ్డి శాంతి జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా సీఎం జగనన్న పాలన కొనసాగిస్తున్న సందర్భంగా ప్రతీ మహిళ అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ తోటి మహిళా లోకానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: మండలం మహిళా సమాఖ్య కార్యాలయంలో బుధవారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా పలువురు మహిళలను సత్కరించారు. వివిధ రంగాల్లో దూసుకుపోతున్న మహిళలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మూల కృష్ణవేణి, కోశాధికారి సరోజిని, కార్యదర్శి పార్వతి, ఉప కార్యదర్శి సూరమ్మ, ఏపీఎం వి.సుజాత, ఏవో ఎం. ఉష కుమారి, రజిని, పద్మ, లక్ష్మి, వీవోఏ లు, గ్రామ సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

మహిళలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : నేటి పోటీ ప్రపంచంలో పురుషుల సమానంతో మహిళలు అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో ఎదగాలని నారీశక్తి అవార్డు గ్రహీత పడాల భూదేవి అన్నారు. నగరంలోని స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పడాల భూదేవి మాట్లాడుతూ ప్రపంచంలో 800 కోట్లలో జనాభాలో 400 కోట్ల మంది మహిళాలే ఉన్నట్లు చెప్పారు. 400 కోట్ల మంది మహిళలు మహిళా దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. మహిళలు పురుషులతో సమానంగా మహిళలు పోటీ పడుతున్నారన్నారు. మహిళా లేకపోతే ప్రపంచం నడవదని తెలిపారు. మహిళలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ప్రాధాన్యత లభిస్తోందని చెప్పారు. తాను నిరుపేద సామాన్య కుటుంబంలో పుట్టి అనేక ఒడిదుడుకల మధ్య సతమతమయ్యానన్నారు. ఆత్మవిశ్వాసం, కఠోర శ్రమ, నిజాయితీతో సమాజంలో నిలబడి నాలాంటి ఎందరో మహిళలకు ఉపాధి కల్పించే స్థాయికి చేరుకున్నానని తెలిపారు. జిల్లా వాసుల సహకారంతో రాష్ట్రపతి చేతుల మీదుగా నారీశక్తి అవార్డు అందుకోగలిగానన్నారు. ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నానని, ఆ సేవలు విస్తతం చేయాలంటే రాజకీయాల్లోకి రావడం అనివార్యమవుతోందని చెప్పారు. మీ అందరి సహకారం, మద్దతుతో త్వరలోనే చట్ట సభలో మహిళల సమస్యలపై గళం విప్పేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. అలాగే స్టార్ వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ గౌరవాధ్యక్షులు జి.ఇందిరాప్రసాద్ మాట్లాడుతూ మహిళలు ఆకాశంలో సగం అన్నారు. నదులు పేరు మహిళలు పేరునే ఉన్నాయని, మహిళలు వద్ద శాంతి సహనం ఉందన్నారు. పురుషుల కంటే మహిళలు బలంగా ఉన్నట్లు చెప్పారు. మహిళలలు ఎక్కడ పోటీ పడాలో అక్కడే పోటీ తున్నారని కొనియాడారు. అనంతరం నగరంలోని పారిశుధ్య విభాగంలో ఉత్తమంగా సేవలు అందిస్తున్న స్వీపర్లు సొంగల అలివేలు, అరుగుల లక్ష్మీ, చల్లా కమలమ్మ, నీలాపు లక్ష్మీదుర్గా, కేశవ అప్పలకొండలను పుష్పగుచ్ఛాలతో సత్కరించి దుశ్శాలువతో సన్మానించారు. అలాగే పలువురు మహిళా ప్రతినిధులను సైతం సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు శాసపు జోగినాయుడు, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, డాక్టర్ గంజి ఎజ్రా, బి.వి.రవిశంకర్, ఎస్.సంజీవరావు, బి.దేవీప్రసాద్, మలిపెద్ది మల్లిబాబు, కూన వెంకట రమణ మూర్తి, ఎన్. ఈశ్వరరావు, గురు ఆనందరావు, ఎస్.అప్పలనాయుడు, గజల్స్ వాసుదేవ్ ఆర్ట్స్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ అడపా మోహనరావు, అవార్డ్ గ్రహీతలు ఉపాధ్యాయులు పోలుమహంతి సుజాత, చదువుల సుజాత, నలినీ సుధాకర్, ఖజానా శాఖ అధికారి భాగ్యలక్ష్మీ, స్టార్ వాకర్స్ వనిత క్లబ్ అధ్యక్షురాలు అందవరపు జ్యోతిర్మయి, బిటువాడ మాజీ సర్పంచ్ ఎల్. కృష్ణవేణి, మీనా కుమారి, పదాల లిష తదితరులు పాల్గొన్నారు.

బెజ్జిపురం యూత్‌క్లబ్‌లో...

లావేరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను యూత్ క్లబ్ బెజ్జిపురం స్వచ్ఛంద సేవా సంస్థ వివేకానంద సదనం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యం. ప్రసాద్ రావు, యూత్ క్లబ్ అధ్యక్షులు అధ్యక్షత వహిస్తూ మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. యూత్ క్లబ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలు తయారుచేసిన వస్తు ప్రదర్శనను కుప్పిలి వరప్రసాద్ కుమార్ - నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్, జీవీబీడీ హరిప్రసాద్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్

ప్రారంభించారు. అభినయ నృత్యకేతన్ - శ్రీకాకుళం బృందం మరియు యూత్ క్లబ్ బృంధం నిత్య ప్రదర్శనల ద్వారా సభికులను అలంకరించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట మహిళలు డాక్టర్ ఎన్ అనురాధ, జిల్లా క్షయ లెప్రసి ఎయిడ్ కంట్రోల్ అధికారినిబీ డాక్టర్ కే. భాగ్యలక్ష్మి, కే.వీ.కే సమన్వయకర్త సుధారాణి, ప్రముఖ న్యాయవాదిబీ శ్రీమతి యూ.శ్రీలక్ష్మి బాల సంక్షేమ సమితి చైర్పర్సన్ ఎస్. నీరజ- జీసిడిటీబీ డీసీసీబీ అదనపు బ్రాంచ్ మేనేజర్, ఎం .హరిత, బ్రాంచ్ మేనేజర్- వై.నీరజ, వెటర్నరీ డాక్టర్ జి.లావణ్య తదితరులు మహిళా దినోత్సవం ప్రాముఖ్యత గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ కార్యవర్గం 12 మంది ప్రతిభవంతులైన (క్రీడల్లో, సైన్స్ ఎగ్జిబిషన్లో జాతీయ, రాష్ట్రీయ పురస్కార గ్రహీతలు) బాలికలను సత్కరించారు. అలాగే ప్రతిభవంతులైన 46 మంది వివిధ రంగాలలో విశిష్ట ప్రతిభ చూపిన మహిళలను " స్త్రీ శక్తి" పురస్కారంతో సన్మానించింది. ఈ కార్యక్రమంలో జి. అప్పలనాయుడు, కోశాధికారి వందన సమర్పణ చేశారు.

మనువాదంపై పోరు.. మహిళా విముక్తికి మార్గం

పివోడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రమసుందరి

పలాసలో : మనువాదంపై పోరు మహిళా విముక్తికి మార్గమని ప్రగతిశీల మహిళా సంఘం పివోడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బత్తుల రమాసుందరి అన్నారు. బుధవారం కాశీబుగ్గలో విద్యా వాహిని కళాశాలలో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు బతకల ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో స్త్రీ, పురుషుల అసమానతలు పెంచి పోషిస్తున్న బిజెపి పాలనపై జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనుధర్మ శాస్త్రం అత్యంత ప్రమాదకరమని, మహిళలను మధ్య యుగాల్లోకి తీసుకుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సనాతన సాంప్రదాయల్లో బందిస్తున్నారని అన్నారు. దేశంలో బుల్డోజరు రాజకీయాలు నదుస్తున్నాయని, బిజెపి ఆర్ఎస్ఎస్ పాలిత రాష్ట్రాల్లో ముస్లింపైన, దళితులపై, ఆదివాసీలపై, మహిళలపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం మహిళలు పోరాట స్ఫూర్తిని దెబ్బ తీస్తూ పాలకులు మహిళలకు చీరలు, బంగారాభరణాలు వ్యాపార ప్రకటనలు ఇస్తూ శుభాకాంక్షలకు పరిమితం చేస్తున్నారని అన్నారు. మహిళలు 18 గంటలు పని దినానికి వ్యతిరేకంగా ఓటు హక్కు కోసం సమానత్వం కోసం 113 సంవత్సరాల కిందట చేసిన పోరాట స్ఫూర్తిని మీరు దెబ్బ తీస్తున్నారని, స్త్రీ పురుష సమానత్వం కోసం మహిళా విముక్తి కోసం మనువాద భావజాలం పునరుద్దరణ కుట్రలను బద్దలు కొడుతూ మహిళల విముక్తి మార్గం కోసం పోరాడాలని అన్నారు. నిర్మల, అంకమ్మ, సరస్వతి, చంద్రక్క, జయక్క లాంటి విప్లవ వీర నారీ వణుతుల స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. స్త్రీ, పురుష సమానత్వం సాధించడమే అంతిమ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రాసి శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు, పివోడబ్ల్యు జిల్లా కార్యదర్శి పోతనపల్లి కుసుమ, పివోడబ్ల్యు సహాయ కార్యదర్శులు హేమావతిలు పాల్గొన్నారు. అనంతరం అరుణోదయ కళాకారులు సోమేష్, వినోద్ విప్లవ గీతాలు అలపించారు.

మహిళలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి : ఏపిఎం గోవింద్

కవిటిలో : నేటి పోటీ ప్రపంచంలో పురుషులతో సమానంతో మహిళలు అన్ని రంగాలలో ఆత్మవిశ్వాసంతో ఎదగాలని ఏ పి ఎం గోవింద్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రమైన కవిటి మహిళ సమైఖ్యలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు రంగవల్లికలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏ పి ఎం గోవింద్ మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని అన్నారు. మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయ రంగాలలో మంచి ప్రాధాన్య లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కమల జన్ని,అకౌంటెంట్ పూడి సుహాసిని, ఆపరేటర్ కుసుమ తో పాటు పలువురు మహిళలకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీసీలు, సి ఎఫ్ లు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ శక్తిని సాంకేతికంగా నిరూపించాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : 'స్త్రీ నిరంతరం మారుతున్న సాంకేతికతను అందుకోవాలని 'గురజాడ విద్యా సంస్థల డైరెక్టర్ సంయుక్త

అన్నారు. గాయత్రి కాలేజీ అఫ్ సైన్స్ అండ్ మానేజ్మెంట్ కళాశాలలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొని వర్తమానంలో మారుతున్న సాంకేతిక అధారిత ఉద్యోగ అవకాశాలును అందిపుచ్చుకొనే దిశగా వినియోగించుకోవాలని, చెడును కాకుండా మంచికోసం సాంకేతికతను ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల గణిత శాస్త్ర ఉపన్యాసాకులు అరుణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పులఖండం శ్రీనివాసరావు, మనస్తత్వ శాస్త్ర ఉపాధ్యయని శోభ, ప్రైమరరీ శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ శారద, రేవతి, హేమలత, సునీత, సునీతరాణి తదితరులు పాల్గొన్నారు.

స్త్రీలకు సమాన హక్కుల కోసం పోరాడాలి

కాశీబుగ్గలో : స్త్రీలకు అన్ని రంగాల్లో సమాన హక్కులు కోసం పోరాడాలని సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ నాయకులు మద్దిల మల్లేశ్వరరావు అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ పరిధి పద్మనాభపురం కాలనీలో అఖిల ప్రగతి శీల మహిళాసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమెరికా, చికాగోలో నూలు పరిశ్రమలో 119 మంది మహిళలు సజీవదాహనం అయ్యారని, అక్కడి నుంచి పుట్టిన ఈ ఎర్రజెండా ప్రపంచ

వ్యాప్తంగా మహిళా దినోత్సవంగా ఏర్పడిందని గుర్తు చేశారు. 100 సంవత్సరాల నుంచి అనేక పోరాటాలు చేసినా మహిళలకు న్యాయం జరిగే పరిస్థితులు లేవని ఆయన పోయారు. రోజుకో మానభంగం, రోజుకో హత్యకు గురవుతున్నారని, స్త్రీలకు పూర్తిగా రక్షణ కరువైందని అన్నారు. ఇటీవల ర్యాగింగ్‌తో ప్రీతి అనే డాక్టర్ మృతి చెందారని, వీటిని నివారణ చేయాలంటే అందరు ఐక్యతతో ఉండాలని పిలుపునిచ్చారు. రాజకీయ పోరాటం చేయాలని, చట్టసభలో మహిళాధిక్యత పెరగాలని అన్నారు. మహిళల పోరాటాలకు పురుషుల మద్దతు కూడా తీసుకోవాల్సిన అవసరముందని అన్నారు. మహిళ సంఘాల నేతలు కామ్రేడ్ కోనారి ఈశ్వరమ్మ, పోతనపల్లి సుందరమ్మ, మద్దిల తులసమ్మలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన చూస్తున్న జగన్ ప్రభుత్వం సారా నిషేదం చేస్తామని హామీ ఇచ్చినా మహిళలకు మొండి చేయి చూపించారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సౌకర్యం లేని చట్టాలు తెచ్చి, నిత్యవసర వస్తువులు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగిపోయినా వాటిని అదుపు చేయలేని ప్రభుత్వాలను గద్ది దింపే వరకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలాస, సోంపేట, టెక్కలి, బొడ్డపాడు నుంచి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతిలో మహిళలకు ఉన్నత స్థానం

శ్రీకాకుళం రూరల్‌లో : నైరాలోని వ్యవసాయ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అసోసియేట్ డీన్ డాక్టర్ డి.శ్రీనివాస్ ప్రసంగిస్తూ భారతీయ సంస్కృతిలో మహిళలకు గొప్ప స్థానం ఉందన్నారు. కుటుంబం మరియు సమాజంలో వారు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల సమస్యలు, మహిళా సాధికారత, అనేక రంగాల్లో ఆర్థిక స్వావలంబన సాధించేందుకు మహిళలు చేస్తున్న కృషిపై దృష్టి సారించడానికి గొప్ప మార్గం. ఈ సంవత్సరం ప్రచారం యొక్క థీమ్ కేవలం లింగ సమానత్వం మాత్రమే కాదు, ప్రతిచోటా మహిళలతో కూడిన ప్రపంచాన్ని సృష్టించడం. సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా మహిళలు సాధించిన ఎన్నో విజయాలను, వారి గొప్పతనాన్ని మహిళా దినోత్సవ వేదికపై ప్రస్తావిస్తూ అందరిలోనూ అవసరమైన ప్రోత్సాహాన్ని, ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎన్. ఎస్.ఎస్ అధికారులైన ఎన్. సంధ్య అసిస్టెంట్ ప్రొ. డా. జి. ఎస్. రోయ్, అసిస్టెంట్ ప్రొ. లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధనా బోధనేతర సిబ్బంది, ఇతర మహిళా సిబ్బంది మరియు విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు అన్నింటా రాణించాలి

ఎచ్చర్లలో : మహిళల అన్ని రంగాల్లో రాణించాలని ఎఎంసి మాజీ చైర్మన్ కలిసెట్టి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కొంగరాం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ర సాము నేర్చుకుంటున్న 24 మంది బాలికలకు కలిసెట్టి నిఖిల వైద్య విద్యా చారిటబుల్ ట్రస్ట్ తరఫున దుస్తులను అందజేశారు. కర్ర సాము నేర్పిస్తున్న శిక్షకునికి సన్మానించారు.

మహిళలను గౌరవించాలి

ఇచ్ఛాపురంలో : సమాజంలో మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించడంతోపాటు వారిని వివిధ సందర్భాల్లో గౌరవించాలని పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వరచంద్ర ప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సర్కిల్ కార్యాలయం వద్ద సచివాలయాల పరిధిలో విధులు నిర్వర్తిసున్న మహిళా సంరక్షణ సిబ్బందిని పట్టణ రూరల్, కవిటి సబ్‌ఇన్‌స్పెక్టర్లు గోవిందరావు, రామక్రిష్ణ, కలిసి ఘనంగా సన్మానించారు. మహిళల పట్ల ఎవరు ఇబ్బందికరంగా ప్రవర్తించిన చర్యలు తప్పవని, మహిళలు సాధికారత సాధించేందుకు అన్ని వర్గాల వారు తగిన రీతిలో ప్రోత్సాహించాలని ఇన్‌స్పెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ

గ్రామాల సచివాలయ పరిధి మహిళా సంరక్షణ సిబ్బందిని ఎస్సై రామక్రిష్ణ ఆధ్వర్యంలో సన్మానించి వారి సేవలను కొనియాడారు. గ్రామాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు పోలీస్ స్టేషన్‌తో సమన్వయం చేసుకుని వృత్తిలో నిబద్ధతతో ఉండాలని కోరారు.

మహిళలు హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

- జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్ మణి

బూర్జలో : మండలంలోని పెద్దపేటలోగల ఆర్ట్స్ సంస్థ కార్యాలయంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆమదాలవలస జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి యస్ మణి ముఖ్యాతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మహిళలకోసం ప్రభుత్వం అనేక చట్టాలు చేస్తుందని వాటిని వినియోగించుకోవాలని తెలిపారు. గర్భ నిరోధక చట్టం బాల్య వివాహ నిరోధక చట్టాలను గురించి అందరూ తెలుసుకోవాలని అన్నారు. ఆర్ట్స్ డైరెక్టర్ నూక సన్యాసిరావు మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతాలలో జీవనోపాదిని కల్పించి మహిళల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. వారు పొందాల్సిన హక్కులు అమలు అయ్యే విధంగా కృషి చేస్తామని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని వారికి వారిని మునుముందు మరింత అభివృద్ధి చేయాలని తెలిపారు. మహిళలకు నారీ శక్తి పురస్కార్ అవార్డులను ఆర్ట్స్ సంస్థ నుంచి అందించారు. కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విలువ ఆధారిత శిక్షణ ద్వారా మహిళలకు మరింత ఆదాయం వస్తుందని అన్నారు. చిరుధాన్యాలతో మరింత అభివృద్ధి జరగాలని తెలిపారు.మండల వ్యవసాయ అధికారిరాజేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండాలని, వారు మరింత చైతన్యవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీలత, అమరేశ్వరి,నిమ్మక వరహాలమ్మ చైర్మన్ మన్యం సహజ ఉత్పత్తిదాల కంపెనీ హరిబాబు, ఆమదాలవలస బార్ అసోసియేషన్ లాయర్లు తమ్మినేని అన్నం నాయుడు కింతలి త్రినాధ రావు తదితరులు పాల్గొన్నారు.

సరికొత్త ఉషస్సుకు నాంది పలకాలి

విశాలాంధ్ర-ఆమదాలవలస: మహిళా సాధికారతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకుని సరికొత్త ఉషస్సుకు మహిళలు నాంది పలకాలని కమిషనరు కె.అప్పలనాయుడు (పూ.అ.భా) పిలుపునిచ్చారు. మహిళా దినోత్సవం సందర్భంగా బుదవారం మునిసిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో

పాల్గొన్నారు. మహిళా సాధికారతలో భాగంగా సంక్షేమ పథకాల అమలులో మహిళలకే అగ్రతాంబూలం కల్పిస్తున్న విషయం గమనించాలని సూచించారు. ఈదిశగా రాష్ట్రంలో దిశ చట్టం చేసి మహిళా భద్రతకు కల్పిస్తున్న ప్రాధాన్యం దేశానికే తల మానికమన్నారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి వేడుకను ప్రారంభించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏ.వి శ్రీనివాస్, తది తర మెప్మా, మునిసివల్ సిబ్బంది, అర్పీలు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

సరుబుజ్జిలిలో : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం సరుబుజ్జిలిలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ఆమదాలవలస కోర్టు జూనియర్ సివిల్ జడ్జి యస్. మణీ అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో మహిళలకి సంబంధించి వివిధ చట్టాలు, పెళ్ళిళ్ళు, విడాకులు, మహిళా సాధికారత గూర్చి, పోక్సో చట్టం గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లాయర్లు అన్నంనాయుడు, అచ్చెన్నాయుడు, త్రినాథ రావు, రాజేశ్వర రావు, వరహానర్సింహులు, సరుబుజ్జీలి ఎస్.ఐ కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

మహిళా సాధికారితలో అంబేద్కర్ పాత్ర కీలకం

- అంబేద్కర్స్ ఇండియామిషన్ రాష్ట్ర సైనిక్ విభాగం కన్వీనర్ తైక్వాండో శ్రీను

అరసవల్లిలో : మహిళా సాధికారితలో బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ పాత్ర ఎంతో కీలకమైనదని అంబేద్కర్స్ ఇండియా మిషన్ రాష్ట్ర సైనిక్ విభాగం కన్వీనర్ తైక్వాండో శ్రీను అన్నారు. మహిళల హక్కులు, స్త్రీ విద్య కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. సాంఘిక సంస్కర్తగా, సమానత్వం కోసం పోరాటం చేసిన వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని, హిందూ కోడ్ బిల్ ద్వార మహిళా సాదికరతకు ఆ మహానీయుడు కృషి చేసారని చెప్పారు. అంబేద్కర్స్ ఇండియా మిషన్ ఆద్వర్యంలో శ్రీకాకుళంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో ఆయన మాట్లాడారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి మహిళలతో కలిసి నివాళ్ళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తైక్వాండో శ్రీను మాట్లాడుతూ మహిళల హక్కులు కాలరాస్తున్న సమయంలో ముందు చూపుతో డాక్టర్ అంబేద్కర్ హిందూ కోడ్ బిల్‌ను తెచ్చారన్నారు. ఎంతటి వ్యతిరేఖత వచ్చిన కూడా దాని ఆమోదం కోసం, చట్ట బద్దత కోసం చాల తపన పడ్డారని తెలిపారు. ఆధునిక ప్రపంచ చరిత్రలో ఆడవారి హక్కుల కోసం కేంద్ర మంత్రి వంటి పెద్ద పదవిని వదులుకున్న మహిళా పక్షపాతిగా అంబేద్కర్ చరిత్రలో నిలిచిపోయారన్నారు. బహుభార్యత్వాన్ని రద్దు చేసారని, మహిళల స్వేచ్ఛకి ప్రాధాన్యం ఇచ్చారన్నారు. మహిళలు అన్ని అవకాశాలను అందిపుచ్చుకుని సమాజంలో పోటీతత్వాన్ని ఎదుర్కోని ఉన్నత స్థానాలలో నిలవాలని తైక్వాండో శ్రీను ఆకాంక్షించారు.

26న రెవెన్యూ సర్వీసుల సంఘం శ్రీకాకుళం జిల్లా శాఖ ఎన్నికలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ సర్వీసులు సంఘం శ్రీకాకుళం జిల్లా శాఖ యొక్క కాలపరిమితి ముగిసి నందున 2023-2026 కాలపరిమితికిగాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడానికిగాను బుధవారం ఎన్నికల ఆఫీసర్ నోటిఫికేషన్ విడుదల చేసియున్నారు. ఈనెల 26వ తేదీ ఆదివారం ఎన్నికలు నగరంలో గల రెవెన్యూ గెస్ట్‌హౌస్ వద్ద ఎన్నికలు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ ఎన్నికలు నిర్వహణకు ఎన్నికల అధికారిగా ఏపీఆర్ఎస్ఏ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు జి.శ్రీరామమూర్తి, సహాయ ఎన్నికల అధికారిగా పార్వతీపురం డివిజన్ అధ్యక్షులు ఏ. సూర్యనారాయణ, ఎన్నికల అబ్జర్వర్‌గా ఏపీ ఆర్ఎస్ఏ విజయనగరం జిల్లా అధ్యక్షులు టి. గోవింద్‌ని ఏపీ ఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పారాజు వెంకటేశ్వర్లు నియమించారు.

టీడీపీకి మొదటి ప్రాధాన్యత ఓటు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ఆంధ్రుల ఆత్మగౌరవం కోసం పాటుపడే తెలుగుదేశం పార్టీకి శాసనమండలిలో తగిన శక్తిని స్థానిక సంస్థల ప్రతినిధులు, పట్టభద్రులు అందివ్వాలని ఆ పార్టీ ఎమ్మెల్సే ఎన్నికల ప్రచార పర్యవేక్షకుడు సత్తిబాబు అన్నారు. బుధవారం స్థానికంగా పర్యటించి పార్టీ కేడర్‌తో కలిసి పలు ప్రాంతాల్లో ఎమ్మెల్సీ ఓట్లను అభ్యర్థించారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడి కక్షసాధింపు నిరంకుశధోరణి పెరిగిందని ప్రజలు గమనిస్తున్నారని, అందుకు అనుగుణంగా చదువరులు తమ ఓటును వినియోగించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవికి మొదటి ప్రాధాన్యత ఓటుతో బలపర్చాలని విజ్ఞప్తి చేసారు. ఆయనతో పాటు బి.సి సాధికార సమితి కన్వీనర్ కొండా శంకర్, శిష్టకరణ సాధికార కమిటీ ప్రతినిధి నందిగాం కోటేశ్వర రావు, రంగాల శ్రీను తదితరులు ఎమ్మెల్సీ ఓటర్లను కలుసుకున్నారు.

మత్తుతో జీవితాలను చిత్తు చేసుకోవద్దు

- సిఐ ఆర్ఇసిహెచ్ ప్రసాద్

విశాలాంధ్ర-కవిటీ : ప్రతి ఒక్కరూ కలలు కనండి ఆ కళలు నెరవేర్చుకునేందుకు ప్రయత్నం చేయాలని, జీవితములో మత్తుకు బానిస ఐతే జీవితం అధోగతి పాలు అవుతుందని చెడు ప్రవర్తన గల సమాజాన్ని పక్కనపెడితే బంగారు భవిష్యత్ తమ సొంతం అవుతుందని సి ఐ, ఆర్ ఇ సి హెచ్ ప్రసాద్ గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం మండలంలోని ఇద్దివానిపాలెం గ్రామంలో ఐడి లిక్కర్, గంజాయి పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ ఇ సి హెచ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో సంతోషం కావాలనుకుంటే సారా వీడి జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని అన్నారు.కుటుంబ నేపద్యంలో మార్పు కోరుకునేవారు మత్తు పదార్థాలు జోలికి వెళ్లవద్దని సారా మానితే పురోగతి మానకపోతే అధోగతని నినాదాలు చేశారు. మద్యం సేవించడం వలన కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఎస్సై రాము, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత అందించండి

- ఎమ్మెల్సీ ప్రచారంలో కోట గోవిందరావు

విశాలాంధ్ర-ఆమదాలవలస : పట్టభద్రుడు ఎమ్మెల్సీ స్థానానికి ఉత్తముడు సౌమ్యులు అయిన సీతమ్మ రాజు సుధాకర్ ను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియమించారని పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటును సుధాకర్ కు వేసి ప్రభుత్వానికి మద్దతు తెలపాలని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కోట గోవిందరావు అన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆముదాలవలస నియోజవర్గం సరుబుజ్జిలి మండలంలో గల గ్రామపంచాయతీలు కూన జమ్మన్నపేట, విజయరాంపురం, బప్పడం, గోనెపాడు, పెద్ద సవాలాపురం, సింధువాడ, షలంత్రి పంచాయతీలలో బుధవారం ఓటరును కలిసి మద్దతు కోరారు. జగన్‌మోహన్ రెడ్డి బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని గ్రామపంచా యతీలలో పట్టభద్రుల ఓటర్స్ కు అభ్యర్థించారు. ఈ ప్రచారంలో ఓటర్ పేరు, పోలింగ్ కేంద్రం అడ్రస్ పోలింగ్ బూత్ నెంబర్లు వివరాలతో కూడిన కరపత్రాలను కూడా ఓటర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

పశు వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-మందస : పాడి రైతులు, తమ పశువులకు సోకే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యాధికారులు దువ్వాడ శ్రీకాంత్, కిల్లి ఉమాభారతిలు అన్నారు. ఈ నెల 1 నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రం ప్రభుత్వం చేపడుతున్న గాలికుంటి వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి పశువుల్లో గాలికుంటి వ్యాధి అత్యంత ప్రమాదకరమని, పాడి రైతులు ఈ వ్యాధిపట్ల జాగురతతో వ్యవహరించాలని అన్నారు. ఈ వ్యాధి అంటువ్యాధి అని, వైరస్ వలన సోకుతుందని, ఒక పశువు నుంచి మరో పశువుకు కలుషిత నీరు, మేత వలన వ్యాపిస్తుందని అన్నారు. వ్యాధి బారిన పడిన పశువు తీవ్ర జ్వరంతో బాధపడుతూ నోటిలో మరియు కాళ్లగిట్టల మధ్య పుళ్లు ఏర్పడుతాయని అన్నారు. నోటి నుంచి తీగల మాదిరి చొంగ కారుతూ తిండి మాని నిరసించడం ఈ వ్యాధి లక్షణాలని అన్నారు. వ్యాధి సోకిన తరువాత వైద్యం అలస్యం చేస్తే పశువులు మృతి చెంది, రైతుకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లుతుందని తెలిపారు. మండలంలో గల అన్ని గ్రామాల్లో ఈ వ్యాధి రాకుండా వ్యాధినివారణ టీకాలను ఉచితంగా వేస్తున్నామని, దీనిని రైతులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మొబైల్ అంబులెటరీ సిబ్బంది డాక్టర్లు సంతోషి, ఉమా, వంశీ, సిబ్బంది లక్ష్మీ, నరేంద్ర, బాలక్రిష్ణ, కళ్యాణ్, హరిక్రిష్ణ, భాస్కరరావు, కూర్మారావు, పురుషోత్తంలు పాల్గొన్నారు.

సంధికాలపు సతమతం

- మార్చిలోనే మండుతున్న ఎండలు.... తెల్లవారుజామున పొగమంచు
- మధ్యాహ్నం విలవిల, రాత్రి గజగజా అల్లాడిపోతున్న ప్రజానీకం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : శీతాకాలం వెళ్తున్న, వేసవి వస్తున్న సంధికాలంలో రుతుచక్రం నడుస్తోంది. మార్చి నెల ప్రారంభంలోనే మధ్యాహ్న భానుడు తన ప్రతాపం చూపుతున్నాడు. మరో వైపు రాత్రివేళ శీతాకాలపు హిమపాతం నడి రుతువులా గజగజ వణికిస్తోంది. ఇదిలా ఉంటె ఏప్రిల్, మే నెలల్లో ఇంకెంత వేసవి తాపాన్ని ఎదుర్కోవాలో అని ప్రజలు భయపడుతున్నారు. ఎండ మండిస్తోంది, రోజు రోజుకు గుబులు పుట్టిస్తోంది. పగటి ఉష్ణోగ్రత 38 డిగ్రీలకు పైబడి నమోదవుతుంది. ఉక్కబోతకు తాళలేక ప్రజలు ఏసీలు, కూలర్లను ఆశ్రయిస్తుండడంతో విద్యుత్ వినియోగం పెరుగుతుంది. మరోపక్క గ్రీష్మతాపం నుంచి ఉపశయనం కలిగించే పండ్ల రసాలు, పుచ్చకాయల దుకాణాలు, చెరకు దుకాణాలు వెలుస్తున్నాయి. పుచ్చకాయలు, పండ్ల రసాలు. రోడ్ల వెంబడి వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించే పండ్లు, చెరకు రసాలు, కొబ్బరి బోండాలు, సీజనలుగా వచ్చే పచ్చకాయలు దుకాణాలు వెలుస్తున్నాయి. రోడ్లలో చెట్లనీడలో వ్యాపారులు వీటిని విక్రస్తున్నారు. దారిన వెళ్లే ప్రయాణికులు వీటి వద్ద ఆగి సేదదీరుతున్నారు.

జాగ్రత్తలు తప్పనిసరి : ఎండతీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో బయటతిరిగే వారు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. తలనొప్పి, తీవ్ర జ్వరం, మగత నిద్ర, కలవరింపులు, ఫిట్స్, పాక్షికంగా అపస్మారక స్థితి ఉంటే వడదెబ్బ లక్షణాలుగా గుర్తించి, వెంటనే ప్రథమ చికిత్స అందించాలని సూచిస్తున్నారు. చల్లని ప్రదేశానికి చేర్చి, చల్లని వస్త్రంతో శరీరాన్ని తుడవడంతో పాటు చల్లని గాలి తగిలే విదంగా చూడాలంటున్నారు. వైద్య సాయం కోసం దగ్గర్లోనే ఆస్పత్రికి తరలించాలి. పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, వేసవిలో అప్రమతంగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. ఎండలో బయటికి వెళ్లాల్సి వచ్చినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు.

ప్రచార విభాగం జోనల్ ఇన్‌ఛార్జ్‌గా చింతాడ

విశాలాంధ్ర-బూర్జ : పార్వతీపురం, మన్యం అల్లూరి సీతారామరాజు జిల్లాల వైసీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్చార్జిగా మండలంలోని రావికంటిపేట గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త చింతాడ రవికుమార్ ను పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్రెడ్డి నియమించారు. పార్టీ కోసం చురుగ్గా పనిచేస్తూ క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్టం చేస్తూ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్రెడ్డి ఆదేశానుసారం ప్రతిపక్షాలకు కంటిమీద కునుకులేకుండా చేస్తూ ఎప్పటికప్పుడు పార్టీ క్యాడర్లో ఉత్తేజాన్ని నింపడంలో ఈయనది అందవేసిన చేయి. వైసీపీ కోసం జగనన్న సేవకునిగా అనునిత్యం నాటినుంచి నేటి వరకు పనిచేస్తూనే ఉన్నారు. తన పరివర్తన్ ట్రస్ట్ ద్వారా అనేక సేవలు చేపడుతున్నారు. ప్రస్తుతం విద్యా వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న వైఎస్ జగన్మోహన్రెడ్డి బాటలో నడుస్తూ శ్రీకాకుళం జిల్లా జూడో అసోసియేషన్ చైర్మన్ గా క్రీడాకారులకు అవసరమైన క్రీడా సామాగ్రిని సొంత నిధులతో పంపిణీతో పాటు ప్రకృతి వైపరీత్యాలు సంభవించే సమయంలో విస్తృత సేవలందిస్తున్నారు. కరోనా పాండమిక్ లాక్ డౌన్ సమయంలో కూడా ఈయన కృషి అమోఘం. ప్రచార విభాగం జోనల్ ఇన్చార్జ్ గా నియమించిన సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ నవ శకానికి నాంది పలుకుతూ నూతన నాయకత్వాన్ని తీసుకు వచ్చేందుకు నన్ను (మూడు జిల్లాలు) జోనల్ ఇన్చార్జిగా నియమించినందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి, రీజినల్ కోఆర్డినేటర్ బొత్స సత్య నారాయణకి, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాసుకి, రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావుకి, మత్స్యకార శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, జడ్పీ చైర్పర్సన్, పిరియా విజయమ్మ, రాష్ట్ర మంత్రులకు, ఎమ్మెల్యేలకు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకిచ్చిన ఈ పదవిని అలంకారప్రాయంగా కాకుండా బాధ్యతగా నిర్వహిస్తానని, అందరి సూచనలు, సలహాలతో వైసీపీ అభివృద్ధికి నిరంతరంగా కృషిచేసి రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరొకసారి ముఖ్యమంత్రిని చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని చింతాడ రవికుమార్ తెలిపారు.

ఎల్లమ్మతల్లి సంబర మహోత్సవం ప్రారంభం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : తరతరాల నుండి వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగిస్తూ వస్తున్న యల్లమ్మతల్లి సంబర మహోత్సవం లో ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం గ్రామంలో ప్రతీ అయిదేళ్ళకు ఒకసారి అనపాన షణ్ముఖ రెడ్డి కుటుంబం సభ్యులు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎల్లమ్మతల్లి సంబర మహోత్సవం చేస్తున్నారు. మంగళవారం గ్రామ దేవతలు పూజలతో కార్యక్రమం ప్రారంభం అయి, బుధవారం నాడు ఎల్లమ్మ తల్లి గుడి వద్ద పూజలు జరిపి దేవత పుట్టకు అలంకరణ చేసి సంబరాల్లో కీలక ఘట్టానికి సిద్ధం చేస్తారు. కుమ్మరి ఇంటికి వెళ్లి ఘటాలు తెచ్చి అమ్మతల్లి పూజకు తుది రూపం తెస్తారు. గురువారం సాయంకాలం ఐదు గంటల సమయంలో అగ్నిగుండం తొక్కుతూ భక్తులకు మంత్రముగ్ధులను చేస్తారు. ఆటా, పాటాలతో ఏళ్ళమ్మకు పూజలు చేస్తున్న వైనం పరిసర ప్రాంతాల ప్రజలకు కనులవిందు చేస్తుంది.

రక్తదానం చేసిన యువకుడు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మండలం బోరుభద్ర గ్రామానికి చెందిన పి ఈటిడి ఈశ్వరరావు రక్తదానం చేశారు. ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొని రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముద్దపు ఆనందరావు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు అన్యాయంచేసే వైసీపీని ఓడించండి

విశాలాంధ్ర-పొందూరు: రాష్ట్ర అన్ని వర్గాల ప్రజలను నమ్మించి నట్టేట ముంచిన సర్కారుకు ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా ఓడించండని నియోజకవర్గ అబ్జర్వర్ మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానంద్‌తో కూడిన మండల తెలుగుదేశం నేతల బృందం బుధవారం రాపాక, పొందూరు, ఏరుకులపేట, జోగన్నపేట, గార పేట గ్రామాలలో విస్తృతంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ బలపరిచినఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ వేపాడ చిరంజీవి రావు కు మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైసీపీ సర్కార్ పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల ముందు ఉంచారు. అధికార మదంతో దౌర్జన్యాలు రౌడీయిజాలు దాదా గిరులతో పాలన సాగిస్తున్న పాలకులకు ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలనిఆయన కోరారు. ప్రజా సమస్యలపై స్పందించే నీతి నిజాయితీపరుడు, పిలిస్తే పలికే వ్యక్తిగా కార్మిక శ్రామిక ఉద్యోగుల సమస్యలపై అలుపెరిగిన పోరాటం చేసే చిరంజీవి రావు ను ఎమ్మెల్సీగా గెలిపించి నిరుద్యోగ సమస్యలను పరిష్కార దశలో పనిచేసే వ్యక్తికి పట్టం కట్టాలని పట్టబద్రులకు కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుచిగులపల్లి రామ్మోహనరావు, పొందూరు పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన్న రంగ, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ అన్నెపు రాము పొందూరు మండల టిడిపి ఉపాధ్యక్షులు, బాడాన శేషగిరి నాయుడు, వాలి పిల్లి పేట వాసు,అనకాపల్లి శ్రీను నాయుడు, మండల రైతు ప్రతినిధికొండల రాజారావు పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా శ్రీనివాసుని చక్ర తీర్థ స్నానాలు

విశాలాంధ్ర-హిరమండలం : మండలకేంద్రమైన మేజర్ పంచాయతీ లోని సుభలయ మెట్ట (తపోగిరి)పై వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి చక్రతీర్థ స్నానలు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు అత్యంత వైభవంగా జరిపారు. ఆరోగ్య ప్రదాతగా పేరొందిన ఈ స్వామి డోలోత్సవాల్లో ఆఖరి ఘట్టమైన చక్ర స్నానం ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామిని గరుడ వాహనంపై ఊరేగించారు. అనంతరం వంశధార నది తీరంలో వేలాది మంది భక్తుల సమక్షంలో అర్చకులు ఉత్సవ విగ్రహాలకు చక్రస్నానం చేయించారు. భక్తులు వంశధార నదిలో స్నానం చేస్తూ 'గోవింద.. గోవింద' అంటూ నామస్మరణ చేసారు. ఈసందర్భంగా స్వామివారి తోటలో సుభలయ గ్రామస్థులు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. సుమారు పదివేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. అంగూరువీధికి చెందిన జోగి ఆదినారాయణ భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొత్తూరు సిఐ ఆర్ వేణుగోపాలరావు, హిరమండలం ఎస్సై జి నారాయణ స్వామి, కొత్తూరు ఎస్సై కె.గోవిందరావు ఆధ్వర్యంలో 40 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

400 మందికి ఉచిత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం హరిశ్చంద్రపురం గ్రామంలో బుధవారం అంతర్జాతీయ మహిళదినోత్సవాన్ని పురష్కరించుకొని కొత్తమ్మతల్లి ఫార్మర్ ప్రొడ్యూషింగ్ కంపెనీ లిమిటెడ్ వారి ఆద్వర్యంలో శ్రీకాకుళంకు చెందిన మెడికవర్ అసుప్రతి వారి ఆధ్యక్షతన జరిగిన మెగా ఉచిత వైద్య శిభిరంతో 400 మందికి వైద్య పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మెడికవర్ అసుపత్రి వైద్యులు కోట బాలసూరి ప్రకాష్, పి, అనురుద్దినాయుడు, ఆర్. సుధీర్, సింధుజ, మౌనికలు 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇందులో నలుగురుకి మెరుగైన వైద్యం కోసం మెడికవర్ అసుపత్రికి రిఫర్ చేశారు. అలాగే శ్రీకాకుళంకు రెడ్ క్రాస్ వారి ఆద్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిభిరంతో 50 మంది

నుంచి రక్తం సేకరించారు. అంతకు ముందు మహిళ దినోత్సవాన్ని సందర్భంగా కొత్తమ్మతల్లి ఎఫ్‌టీఓ సీఈఓ పూజారి సత్య ప్రియ, మాజీ సర్పంచ్ పూజారి శైలజ సత్యన్నారాయణలు మహిళ డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. శీధర్, బి, సన్యాసిపాత్రుడు, జాతీయ యువజన అవార్డు గ్రాహీత పెంచి చైతన్య కుమార్, టెక్కలి ఏడీఏ తిరుమలరావు, వ్యవసాయాధికారిలు, ఎస్. గోవిందరావు, ఆర్. అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

అగ్నికి ఆహుతైన తోటలను దాసునాయుడు పరిశీలన

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మేఘవరం పంచాయతీ, మేఘవరం గ్రామంలో ఇటీవల అగ్నికి ఆహుతైన సుమారు 10 ఎకరాలజీడి తోట, కొబ్బరి తోటలను, జిల్లా తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షుడు మెండ దాసునాయుడు బుధవారం పరిశీలించారు. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధితులతో మాట్లాడి పరామర్శించారు. రైతులకు జరిగిన నష్టం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి నౌపడ సత్యనారాయణ, మరువాడ సర్పంచ్ ప్రతినిధి, విద్యా కమిటీ చైర్మన్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి సూరాడ దాసురాజు, మేఘవరం మాజీ సర్పంచ్ పరపటి రాజశేఖర్, తెలుగుదేశం నాయకులు సురాడ ధనరాజు,

సీతంరాజును అత్యధిక మెజారిటీతో గెలిపించండి

విశాలాంధ్ర-బూర్జ: మండలం పరిధిలో గుత్తవల్లి, లాభం పంచాయితీ లో పట్టుభద్రులు ఎం.ఎల్.సి అభ్యరర్థీ సీతంరాజు సుధాకర్ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షులు ఖండాపు గోవిందరావు పట్టుభద్రులను కోరారు. ఆయనతో పాటు జడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, కర్ణం కృష్ణమ నాయుడు, మండల యువజన అధ్యక్షులు మామిడి శ్రీనివాసరావు, స్థానిక ఎంపీటీసీ అభ్యర్థి బొడ్డేపల్లి రమణమ్మ, సచివాలయం కన్వీనర్ గుమ్మడి రాంబాబు, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు సూరపు ఉదయకుమార్, డైరెక్టర్ వావిలపల్లి గోవింద్ రావు, ప్రత్యేక ఆహ్వానితులు బొడ్డేపల్లి నాగరాజు స్టానిక సర్పంచ్ అభ్యర్థి బొడ్డేపల్లి నారాయణమూర్తి, లాభం సర్పంచ్ అభ్యర్థి బెజ్జిపురం అప్పలనాయుడు ,ఎంపీటీసీ లు, సర్పంచ్‌లు వైస్సార్సీపీ కార్యకర్తలు, అభిమానులు నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్ మామిడి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజా పంపిణీ పక్కదారి..!

- ఎన్ ఎఫ్ ఎస్ ఏ కు తూట్లు
- సరుకు లేకున్నా వేలిముద్రలు
- కాసుల కక్కుర్తిలో అధికారులు
- పట్టించుకోని పాలకులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: పేదలకు అక్కడ అన్నం పెట్టు వారిని ఆదు కోవాలని ఉద్దేశంతో ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రభుత్వం రూపొందించింది. ఆకలి సూచికలో అట్టడుగు న ఉన్న వారిని గుర్తించి వారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార ధాన్యాలను పిడి ఎస్ వ్యవస్థను ఏర్పాటు చేసి అందిస్తున్నారు. కొంతమంది అధికారుల స్వార్థం, పంపిణీదారుల అత్యాశ, నిర్వాహకుల అలసత్వం, వెలసి లబ్ది దారుని అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ప్రభుత్వాలు కల్పించే మొత్తాన్ని పక్కదారి పట్టిస్తున్నారు అన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికే ఆహార ధాన్యాలపై కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో కోత విధించింది. ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పి ఎం జి కె ఏ వై ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ యోజన పథకం ద్వారా మనిషి ఒక్కంటికి ఐదు కేజీల బియ్యం ఉచితంగా అంది స్తుంది. కరోనా నుంచి ఈ ఏడాది డిసెంబర్ వరకు అంచలంచలుగా పథకాన్ని కొనసా గిస్తున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ పథకానికి కొనసాగింపుగా మనిషి ఒక్కంటికి 5 కేజీలు రూపాయివంతున అందిస్తున్నారు. జాతీయ ఆరోగ్య భద్రత లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత, కిలో రూపాయి విధానానికి కిలోదకాలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా ఐదు కేజీల వంతున ఉచితంగా అందిస్తున్నారు. అంటే ఒక ప్రభుత్వం ఇచ్చే పథకాన్ని కొనసాగించ లేదన్నది తెలుస్తుంది. ఎన్ ఎఫ్ ఎస్ లో నమోదు కాని 1354 కార్డు కు ప్రస్తుత ప్రభుత్వం బి అని అందిస్తుంది. ఆముదాలవలస సివిల్ సప్లై విభాగంలో 78 రేషన్ దుకాణాలు ఉన్నాయి. అందులో ఏడు శ్రీకాకుళం సి ఎస్ డి టి పరిధిలోకి వస్తాయి. పథకం పక్కదారి పట్టడానికి సప్త పురాణాల నుంచి అధికారులు ఆట మొదలెట్టారు. చింతాడ, మన్నయ్యపేట, నందగిరిపేట, సొట్ట వారి పేట, సనపలవానిపేట ప్రాంతాల్లో సరుకు ఇయ్యకుండానే లబ్ధిదారుతో తంబు వేయిస్తున్నారు. గోదాము నుండి సరుకు వచ్చిన తర్వాత ఇస్తామని లబ్ధిదారుకు మభ్యపెడుతున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికీ కనీస చర్యలు చేపట్టడం లేదు. దీంతో లబ్ధిదారు ఆకలి మంటలతో బోరును విలపిస్తున్నాడు. ఆముదాలవలస ప్రాంతంలో 25,534 కార్డులు ఉన్నాయి. ఇందులో 1321ఎ ఎ వై కార్డులు ఉన్నాయి. వీటికి పంపిణీ కోసం 15 ఎండి యు మొబైల్ డిస్పెన్సివ్ యూనిట్ లు పనిచేస్తున్నాయి. వీరికి నెలనెలా ప్రభుత్వం నుంచి 21000 రూపాయలు ఖాతాలో జమవుతున్నాయి. ఒక్కో ఎం డి యు డ్రైవరు 2000 కార్డులకు సరుకులు అందించాలి. నిలిపివేసిన ఎండి అమ్మకు కూడా ప్రభుత్వం ఇచ్చిన మొత్తం ఖాతాలో జమవుతుంది. ఇదిలా ఉండగా చింతాడ లో ఒక నెల, సనపల వానిపేటలో ఒక నెల, మన్నయ్యపేట ఒక నెల ఇలా సప్తపురాల్లో సరుకు ఇవ్వకుండానే లబ్ధిదారులతో తంబు వేయిస్తున్నారు ఈ విషయం అధికారుల వద్దకు వచ్చినప్పటికీ గోప్యంగా ఉంచడం విశేషం. సరుకులు ఇవ్వకుండా తంబు వేయించి ప్రభుత్వం అందించిన బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న కొందరు ప్రబుద్ధులను ఉండగా. తూనికలు కొలతలు సక్రంగా లేక మరి కొంతమంది వ్యవహార శైలి ఉంది. వీరికి అధికార పార్టీలోని చోటా నాయకుల అండదండలు ఉన్నాయి. లబ్ధిదారులు ఆముదాలవలస సి ఎస్ డి టి ని కలిసి సరుకులు అందించడం లేదని మొరపెట్టుకున్నప్పటికీ మా పరిధిలోకి రాదని సి ఎస్ డి టి డి అమర్నాథ్ తేల్చి చెప్పారు. సి ఎస్ డి టి కి లబ్ధిదారులు సమస్యను వివరించగా సరుకు లేకపోతే తంబు పడదని స్పష్టం చేశారు. ఇలా రెండిల్లు చుట్టం కావడం కడుపు కారుతూ లబ్ధిదారులు నిలువునా మోసపోతున్నారు. పంపిణీదారుల్లో ఎక్కువ శాతం బినామీదారులు కావడం, వారికి అధికార పార్టీ నాయకులు అండగా ఉండటం వలన లబ్ధిదారికి తీవ్ర నష్టం జరుగుతుంది. దీనిపై ఉన్నతాధికారుల చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. మండలంలోని కొర్లకోట చీమల వలస పరిధిలో ఉన్న ఒక ఎండియు వాహనం తగాదాల్లో ఉండడం కారణంగా ఆ వాహనం ద్వారా సరుకుల పంపిణీ నిలిపివేశారు. దీనికి పాలకపక్షం ప్రధాన పాత్ర పోషించినట్లు తెలుస్తుంది. బినామీ డీలర్ గా ఉన్న ఒక వ్యక్తికి డ్రైవర్ బకాయి పడ్డాడని నిలదీయడంతో వారి ఇరువురి మధ్య ఘర్షణ జరిగి పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయించుకున్నారు. పాలక పక్షం కేసులను రాజీ చేసుకోవాలని ఇరువురికి నచ్చజెప్పి ఎండిఎం ను నిలిపివేశారు. మూడు నెలలుగా ఆ ప్రాంతంలో ఉన్న ఐదు డిపోల పరిధి లబ్ధిదారులు రేషన్ సరుకులకు ఇబ్బందులు పడుతున్నారు. చీమలవలసలో రెండు డిపోలు ఉండగా ఒక డిపో ఉదయం సరుకులు అందిస్తుండగా మరొకటి డి పో రాత్రి వేళలో సరుకులు ఇవ్వడం ప్రారంభించారు. ఈయన స్వతహాగా ఎన్ఆర్ ఈజీఎస్ లో టెక్నికల్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. పగలు తన ఉద్యోగానికి భంగం కలుగుతుందని రాత్రి వేళలో సరుకులు అంది స్తున్నారు. ఇష్టం ఉన్నవారు తీసుకువచ్చుని లేకుంటే మానేయొచ్చని కూడా ఆ డీలర్ స్పష్టం చేయటం లబ్ధిదారులు మరింత కృంగతీస్తోంది. ఈ విషయమై కూడా రెవెన్యూ అధికారులు కనీసం చర్యలు చేపట్టడంతో డీలర్లు మధ్య ఉన్న అవగాహన తేటతెల్లమవుతుంది. కొర్లకోటలో ఘర్షణ పడ్డ అధికార పార్టీ నాయకుడు, చీమ లవలస డీలర్ ప్రతినిధులు స్వతహాగా దోస్తులు కావడంతో ఈ ప్రక్రియ కొనసాగుతుంది అని స్థానికులు అంటున్నారు. పేదలకు పేదలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు పడుతుండ డంతో లబ్ధిదారులు గగ్గోలు పెడుతున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను పక్కదారి పట్టిస్తున్నటువంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టాల్సిన రెవిన్యూ అధికారులు చూసి చూడనట్టు బదిరుల వలె వ్యవహరించడం పలువురని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. నిత్యం పర్యవేక్షించాల్సిన సి ఎస్ డి టి లు అందుబాటులో లేకపోవడంతో పంపిణీ దారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ ఉన్నతాధికారులు ప్రజా పంపిణీ వ్యవస్థ పై దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.